# ఇతరులకు సహాయపడుట

## మంచి సమరయుడు ఎవరో తెలియని వ్యక్తికి సహాయపడ్డాడు

**ప్రార్థన :** “మా తండ్రీ అవసరతలో ఉన్న మా పొరుగు వారిని ఉపయోగకరమైన విధానంలో ప్రేమించడానికి మాకు సహాయం చేయండి!”

మీ పిల్లల నేపథ్యం, స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి. ఇతరులతో మనమే విధంగా ప్రవర్తించాలో మనకు తెలియని వారితో, మన కిష్టంలేని వారితో, ఏ విధంగా నడుచుకోవాలో లూకా 10:25–37లో చూడండి.

- టీచరుగానీ లేదా ఒకపెద్ద అబ్బాయి/అమ్మాయిగానీ లూకా 10:25–37 నుండి మంచి సమరయుని కథ చెప్పాలి.
- గాయపడిన వ్యక్తి ఒక యూదుడనీ అతని పట్ల నిజమైన ప్రేమ చూపిన వాడు వేరే జాతికి చెందిన సమరయుడనీ వివరించండి. యూదులు, మరియు సమరయులు ఒకే దేశంలో నివసించినా పరస్పరం శత్రువులుగా ఉండేవారు.



- పిల్లలనడగవల్సిన ప్రశ్నలు :

1. సమరయుడు రాకముందు గాయపడిన వ్యక్తిని ఎంత మంది దాటివెళ్ళారు?
2. యాజకుడు మరియు లేవీయుడు గాయపడిన వ్యక్తి జాతిలో మతాచార్యులు కాని అతనికి సహాయపడడానికి వారెందుకు ఆగలేదని మీరు భావిస్తున్నారు?
3. సమరయుడు గాయపడిన వ్యక్తి జాతికి చెందిన వాడుకాదు. పైగా ఆ రెండు జాతులు పరస్పరం ద్వేషించుకొనేవారు మరియు పోరాడుకొనేవారు. మరి అతని కొరకు సరయుని మనసులో ఏముండింది?
4. ఆ వ్యక్తి కొరకు సమరయుడు ఏం చేశాడు?
5. ఈ కథలో మనం ఎవరి మాదిరిని అనుసరించాలని యేసు చెప్పాడు?

లూకా 10:25–37 నుండి మంచి సమరయుని కథను నాటికగా ప్రదర్శించండి. ముందుగా రిహార్సల్‌చేసి చూసుకొని ఆ తర్వాత ఆరాధన సమయంలో పెద్దల ముందు ప్రదర్శించండి ఎవరైనా పెద్దల సహాయం తీసుకోవచ్చు. సంభాషణలు లేకుండా కేవలం అభినయించండి.

- చిన్న పిల్లలు, గాయపడిన యూదుడు, దొంగలు, యాజకుడు మరియు లేవీయుని పాత్రలు ధరించాలి. వారికి సంభాషణలు అవసరంలేదు. కేవలం అభినయం చేస్తేచాలు.
- ఈ నాటికలోని ఒకే ఒక సంభాషణ కథ చివరలో సమరయుడు పూటకుళ్ళవానితో మాట్లాడేది. “అతన్ని జాగ్రత్తగా చూసుకో, నేనిచ్చినది కాక అదనంగా ఇంకేమైన నీవు ఖర్చుచేస్తు తిరుగు ప్రయాణంలో నేను చెల్లిస్తాను అని అతడంటాడు. కావాలనుకొంటే ఆ సంభాషణ కూడా లేకుండా పూర్తిగా అభినయంతోనే నాటికను ముగించవచ్చు.
- రిహార్సల్ చేసేటప్పుడు, కథను చదువుతుంటే దానికనుగుణంగా పాత్రధారులు అభినయం చేయాలి. ముఖంలోనూ కదలికలోనూ హావభావాలు ప్రదర్శించాలి.



- గాడిద మరియు సమరయుని పాత్రలను ఇద్దరు పెద్ద పిల్లలు లేదా పెద్దవారు ధరించాలి. గాడిద పాత్రధారి మోకాళ్ళు, మోచేతులపై వంగితే పైనుండి ఒక దుప్పటి కప్పాలి. ఒక చివర తాడు లేదా, గడ్డి లేదా కాగితంతో ఒక తోకను తగిలించాలి. మరోవైపు అట్ట ముక్కలతో చేసిన తలనుపెట్టాలి. గాడిద అప్పుడప్పుడూ హీ, హా అంటూ శబ్దం చేయాలి.
- పిల్లలు ఏ కథను ప్రదర్శించబోతున్నారో ముందుగా పెద్దలకు చెప్పవద్దు. పిల్లల అభినయం చూసిన తర్వాత అది ఏ కథో పెద్దలు చెప్పాలి.

మనం ఒకరికొకరం ఎలా సహాయం చేసుకొంటామో ఈ జీవితంలో ఒకరి భారాలనొకరం ఎలా పంచుకొంటామో సూచించడానికి ఒక గాడిద బొమ్మ గీయాలి.

**కవిత :** కీర్తనలు 41:1–3 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున ముగ్గురు పిల్లలు చెప్పాలి.

బీదలను కటాక్షించువాడు ధన్యుడు.
ఆపత్కాలమందు యెహోవా వానిని తప్పించును.
యెహోవా వానిని కాపాడి బ్రతికించును.
భూమిమీద వాడు ధన్యుడగును

వాని శత్రువుల ఇచ్ఛకు నీవు వానిని అప్పగింపవు.
రోగశయ్యమీద యెహోవా వానిని ఆదరించును
రోగము కలుగగా నీవే వానిని స్వస్థపరచుదువు.

**అభ్యాసము**



- ఒక కొవ్వొత్తిని వెలిగించి బల్లమీద ఉంచండి.
- దాని వెలుగు కనబడకుండా ఒక పెద్ద డబ్బానుగానీ లేదా బుట్టనుగాని దానిమీద బోర్లించండి త్వరగా మండే వస్తువులనుపయోగించవద్దు.
- మత్తయి 5:14–16 చదివి, కొవ్వొత్తిపైన బోర్లించిన దానిని తీసేయండి. దేవుని పట్లగల యదార్థమైన ప్రేమ అవసరతలో ఉన్న వారికి సేవచేసేలా మనలను నడిపిస్తుందని వివరించండి.

**కంఠత వాక్యం :** మత్తయి 5:16

**ప్రార్థన :**

"తండ్రీ మా చుట్టూ ఉన్నవారి అవసరతలు గమనించడానికి మాకు సహాయంచేయి.

వారు మాకు తెలిసినవారైనా కాకపోయినా వారికి సహాయపడడంలో త్వరపడేలా చేయి.

వారికి ఉపయోగపడే విధానాలలో ప్రేమను చూపడానికి మా స్నేహితులు కాకపోయినా, మా కుటుంబానికి చెందినవారు కాకపోయినా, చివరికి మా శత్రువులైనా సరే ప్రేమించడానికి మాకు సహాయం చేయి.

యేసు పేరట వేడుకొంటున్నాం! ఆమెన్"

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net